
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
ఖమ్మం
ఆదివారం 3 నవంబర్ 2024



## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం



ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం కేంద్రంలో గౌడ సేన ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన బహుజన చక్రవర్తి గోల్కొండ కోటను ఏలిన తొలి బహుజన వీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ విగ్రహాన్ని స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానందుతో కలిసి సినీ హీరో సుమన్ తల్వార్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సినీ హీరో సుమన్ మాట్లాడుతూ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించడం ఆనందంగా ఉంది అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో అనేక విగ్రహాలను ఆవిష్కరించినట్లు తెలిపారు.

# సారూ...... తీగలాగండి డొంక కదులుతుంది

### అవినీతి అక్రమాలకు నిలయం కల్లూరు సొసైటీ

### అందిని కాడికి దండుకున్న అధికారి

### సర్వీస్ రికార్డు మాయం అధికారుల ఆడిట్లు బట్టబయలు

### ఆరోపణలు గుప్పిస్తున్న డైరెక్టర్లు.. డైరెక్టర్ కిష్టం శెట్టి నరసింహారావు

**కల్లూరు నవంబర్ 02(ప్రజా జ్యోతి):**

సారూ.... తీగలాగండి డొంక కదులుతుంది కల్లూరు సొసైటీలో చక్రం తిప్పుతున్న సీఈవో శ్రీనివాసరావు సొసైటీలో ఇస్తారాజ్యంగా సీఈఓ గా వ్యవహరించడం పలు ఆరోపణలు వెల్లు వెత్తుతున్న నేపథ్యంలో రాష్ట్ర జిల్లా ఉన్నతాధికారులు చేత 51 ఎంక్వయిరీ చేపడితే తప్ప అనేక అవినీతి విషయాలు వెలుగు చూసే అవకాశం ఉందని సొసైటీ డైరెక్టర్ కిష్టం శెట్టి నరసింహారావు అంటున్నారు.ఇక్కడ ఆయన సొంత రాజ్యం అమలు అవుతుంది ఆయన ఆడిందే ఆట...పాడిందే పాట తప్ప - మిగతా7లో




# రెవెన్యూ మంత్రి పొంగులేటిని కలిసిన పగడాల లచ్చిరెడ్డి..





**తల్లాడ, నవంబర్ 2 (ప్రజా జ్యోతి న్యూస్):**

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వైరా మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పగడాల లచ్చిరెడ్డి కలిశారు. శనివారం రాత్రి హైదరాబాదులోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆయనను కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం లచ్చిరెడ్డి మాట్లాడుతూ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి మండలంలో పలు సమస్యలు వివరించినట్లు వెల్లడించారు. దీనికి ఆయన సుముఖతయత్నం చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కుర్నవల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు గంటల వెంకటాచారి, ఐలూరి శ్రీనివాస్ రెడ్డి, ఐలూరి రాజశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఎస్టీఓకు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం వినతి.


## హైకోర్టు ఉత్తర్వు లను అమలుపరచాలి.

సత్తుపల్లి నవంబర్ 2 ప్రజా జ్యోతి.: కమ్యుటెడ్ వేల్యూఆఫ్ పెన్షన్ అమలు విషయంలో హైకోర్టుకు వెళ్ళి అనుకూల ఉత్తర్వులు పొందిన వారికి ట్రెజరీ అధికారులు మినహాయింపు ఇవ్వాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం విజ్ఞప్తి చేసింది. శనివారం సత్తుపల్లిలో ఎస్టీఓ ఎల్లయ్యను కలసి కోర్టు ఉత్తర్వుల అమలు కొరకు వినతి పత్రాన్ని అందచేసారు. ఉద్యోగ విరమణ తరువాత పొందిన కమ్యుటేషన్ మొత్తాన్ని ఇప్పటివరకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పెన్షనర్ రిటైరైన తరువాత 15 సంవత్సరాలు సమాన మొత్తాలలో ప్రభుత్వానికి తిరిగి చెల్లించే వారని, పెరిగిన వడ్డీ రెట్ల ప్రకారం పెన్షనర్లు తిరిగి అధిక మొత్తంలో చెల్లించవలసి వస్తుండటంతో హైకోర్టును ఆశ్రయించారు. వీరికి అనుకూలంగా కోర్టు 12 సంవత్సరాల 4నెలల వరకే కమ్యుటెడ్ వేల్యూ ఆఫ్ పెన్షన్ (సివిపి)మినహాయించాలని ఉత్తర్వులు ఇచ్చింది. ఖమ్మం జిల్లా నుండి 71 మంది హైకోర్టు అనుకూల ఉత్తర్వులు పొందగా వీరిలో సత్తుపల్లి ప్రాంత



పెన్షనర్లు 7గురు ఉన్నారు. వీరికి హైకోర్టు ఇచ్చిన సివిపి మినహా యింపును తక్షణమే అమలు పరచాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ప్ర భుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సత్తుపల్లి యూనిట్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కేశవరెడ్డి, బద్రుద్దీన్ లతోపాటు ఏ యస్.ప్రకాశరావు, సత్య నారాయణ, బొడేపుడి బాబు ,జయ రాజు,వెంకట నారాయణ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి



**రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన ఇంటర్మీడియట్ గోడౌన్ లను గుర్తించాలి**

**రైస్ మిల్లుల వద్ద తాలు పేరుతో ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదు**

**ధాన్యం కొనుగోళ్ల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం మంత్రి, హైదరాబాద్ లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా, ధాన్యం కొనుగోళ్లపై తీసుకోవాల్సిన చర్యల గురించి పౌర సరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్. చౌహన్ అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా లిమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు. జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు. దొడ్డు రకం ధాన్యం, సన్న రకం ధాన్య కొనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని అన్నారు. జిల్లాలో రైస్ మిల్లుల వద్ద తాలు పేరుతో ఎటువంటి ధాన్యం కోతలు చేయవద్దని, కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాత కొనుగోలు చేయాలని, రైతులకు ఎటువంటి నష్టం రావడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి సూచించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లతో సమావేశాలు నిర్వహించాలని, ప్రభుత్వ ఉత్తర్వులు 27 పై చర్చించాలని, రైస్ మిల్లర్లచే బ్యాంక్ గ్యారంటీ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయవచ్చని అన్నారు. రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్ర పరిచేందుకు అవసరమైన మేర ఇంటర్మీడియట్ గోడౌన్ సన్నద్ధం చేయాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా సరిహద్దుల వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. కూసుమంచి తహసీల్దార్ కార్యాలయం నుండి వీడియో సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో ధాన్య కొనుగోలుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 323 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా కనీస మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌళిక సౌకర్యాలు, గన్ని బ్యాగులు, టార్పలిన్ లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

# సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీగార్డ్ ల ఆర్థిక సాయం.



సత్తుపల్లి రూరల్, నవంబర్ 2 :(ప్రజా జ్యోతి) మండల పరిధిలోని జలగం వెంగళరావు ఉపరితల గని లో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ గా విధులు నిర్వహిస్తున్న పాలకుర్తి సుందర్ రావు దీపావళి పండగ సందర్భంగా సత్తుపల్లి ప్రాంతంలో టపాసులు కొని ఇంటికి తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. ఈ ప్రమాదంలో తలకు బలమైన గాయం కాగా కాలు విరిగింది. మెరుగైన వైద్యానికి ఖమ్మం మమత ఆసుపత్రికి తరలించారు. వైద్యం ఖర్చుతో కూడుకున్నది కావడంతో విషయం తెలుసుకున్న నూతనంగా విధుల్లో చేరిన సహచర సెక్యూరిటీ గార్డులు తమ వంతుగా 19 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని సీనియర్ సెక్యూరిటీ గార్డ్ జోసెఫ్, యాక్టింగ్ జమెదార్ నారాయణ, ప్రైవేట్ సెక్యూరిటీ సూపర్వైజర్ గుర్రం రామకృష్ణకు అందజేశారు. ఈ సహాయం అందించిన వారిలో కే. మారేశ్వరరావు, ఎం.అనిల్ కుమార్, పి.సాయికుమార్, ఎం.రాం బాబు తో పాటు మరి కొంతమంది సెక్యూరిటీ గార్డ్స్ ఉన్నారు.

# మందులవాడ మహిళకు చీరలు కానుకగా అందించిన గౌసుద్దీన్.




కారేపల్లి,నవంబర్2,ప్రజా జ్యోతి:సింగరేణి మండల కేంద్రం సింగరేణి గ్రామపంచాయతీ బీసీ కాలనీ లో బి ఆర్ ఎస్ జిల్లా మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ శనివారం మందుల వాడలోని 20 కుటుంబాల మహిళలకు చీరలు కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా షేక్ గౌసుద్దీన్ మహిళలతో మాట్లాడుతూ సింగరేణి గ్రామపంచాయతీలో ఎవరికి ఏ కష్టం వచ్చినా తాను ఆదుకుంటానని భరోసా కల్పించారు. గౌసుద్దీన్ కు ఈ సందర్భంగా మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖలీ లూల ఖాన్ సద్దాం హుస్సేన్ షేక్ ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను ఆదుకోవడం సంతోషకరం..

## యూత్ నాయకులు దంతనపల్లి కృష్ణార్జున్ రావు..



తల్లాడ, నవంబర్ 2 (ప్రజా జ్యోతి న్యూస్): గురుకుల హాస్టల్ లో 40శాతం మెస్ చార్జీలు పెంచడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావుకి, ఎస్ఓఈ ఖమ్మం గురుకుల ప్రిన్సిపల్ ఎం. బాలస్వామికి కృష్ణార్జున్ రావు యువజన కల్చరల్ అసోసియేషన్ పినపాక అధ్యక్షులు దంతనపల్లి కృష్ణార్జున్ రావు హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఈ సమస్యను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అన్ని గురుకులాల విద్యార్థులు మెస్ ఛార్జీల కోసం అనేక అవస్థలు పడుతున్నారని, వాటిని గుర్తించి మెస్ చార్జీలు పెంచినందుకు మరోసారి ప్రభుత్వ అధికారులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## 5 లక్షల రూపాయలు రైతు బీమా చెక్కును అందజేసిన కాంగ్రెస్ నాయకులు



రఘునాధపాలెం ప్రజా జ్యోతి : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరావు సహకారంతో కోయచలక గ్రామానికి చెందిన ఇటీవల అనారోగ్యంతో మరణించిన చెరుకూరి రంగయ్య కి రైతు బీమా ద్వారా వారి కుటుంబ సభ్యులు చెరుకూరి హైమావతి శ్రీకాంత్ కి .5 లక్షల రూపాయలు గ్రామ మాజీ ఉపసర్పంచి చెరుకూరి పూర్ణచంద్రరావు ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచి మేళ్లచెరువు రాంప్రసాద్. గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకూరి సీతారాములు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదంశెట్టి హనుమంతరావు .చెరుకూరి ముత్తయ్య . మాదంశెట్టి సీతారాములు .అమరం అప్పారావు. చెరుకూరి కృష్ణాంరావు . మాదాసు వెంకటేశ్వర్లు అమరం పరమయ్య. వెంకటేశ్వర్లు చెరుకూరి లక్ష్మణ్. జయరాజు .మడుపు రామాచారి. వీరభద్రం .బలుసుపార్టీ శేషయ్య .యేసు నాగేశ్వరరావు .రమేష్ . విజయ్. సత్యనారాయణ శ్రీనివాస రావు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు .

## హాస్టల్ విద్యార్థుల మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంపుదల చేయడం హర్షనీయం

### గిరిజన గురుకుల తెలంగాణ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్ . శ్యామ్ కుమార్.



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని సంక్షేమ గురుకుల హాస్టల్ లో విద్యార్థులకు మెస్ చార్జీలు మరియు కాస్మెటిక్ ఛార్జీలు పంపుదల విద్యార్థుల యొక్క సర్వతోమాబివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని , మెస్ చార్జీలు 2017 నుండి పెరగక పోవడం తో గురుకులాలలో పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ అమలు చేయడంలో ఎంతో ఇబ్బందులు ఎదురు అవుతున్నయని , గురుకులాల సందర్శనకు వచ్చిన ప్రతి అధికారికి, ఇతర ప్రతినిధులకు సమాధానం చెప్పుకోలేక గురుకుల ప్రిన్సిపాల్స్ , వార్డెన్ లు , స్టాఫ్ ఇబ్బందికర పరిస్తిస్తులను ఎదుర్కొన్నారనీ, చాలీ చాలని రేట్లతో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించలేకపో తున్నారని , ఈ నెల మొదటి తేదీ నుండి డైట్ చార్జెస్, కాస్మోటిక్ ఛార్జీలు ప్రభుత్వం పెంచడం అనేది చాలా శుభ పరిణామనీ .. ఇందుకు జి ఓ .విడుదల చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు విద్యార్థులు , ఉద్యోగుల తరపున తెలియజేస్తున్నట్లు గిరిజన గురుకుల తెలంగాణా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎస్.శ్యామ్ కుమార్ కృతజ్ఞలు తెలియజేశారు. ..ఈ మెస్ చార్జీలు మూడవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు నెలకి 1330 రూపాయలు, 8 తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు నెలకు 1540 రూపాయలు, ఇంటర్ విద్యార్థులకు 2100/-రూపాయలు పెంచడంతో దాదాపు 40% పెంచడం ద్వారా విద్యార్థులకు సరైన పౌష్టికాహారాన్ని అందించగలుగుతామనీ మెస్ చార్జీలు పెంచినందుకు గాను ఈ ప్రభుత్వానికి అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు..

# నేటి నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ, సర్వే.

### నేటి నుండి జాబితా తయారీ.

### 8 నుండి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే.

కారేపల్లి , నవంబర్ 2, ప్రజా జ్యోతి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే మూడో తేదీ నుంచి జాబితా తయారీతో మొదలై పూర్తిస్థాయి సర్వే ఈనెల ఎనిమిదో తేదీ నుంచి ప్రారంభమవుతుందని ఖమ్మం డిఎల్పిఓ రాంబాబు, మండల ప్రత్యేక అధికారి కే. నవీన్ బాబులు తెలిపారు. శనివారం సింగరేణి మండల కేంద్రం కారేపల్లి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నోడల్ అధికారి, డి ఎల్ పి ఓ రాంబాబు, మండల ప్రత్యేక అధికారి కే. నవీన్ బాబులు పలు అంశాలపై ఎన్యుమరేటర్లకు అవగాహన కల్పించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా 3, 4, 5వ తేదీలలో ఇళ్ల జాబితా తయారు చేసే క్రమంలో ప్రతి ఇంటికి ప్రభుత్వం అందజేసిన ఒక స్టిక్కర్ అందించడం జరుగుతుందన్నారు. సర్వే నిర్వహించే క్రమంలో మండల వ్యాప్తంగా ప్రతి 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ నియమించడం జరుగుతుందని, సింగరేణి మండలంలో 150 మంది ఎన్యూమరేటర్లు, పదిమంది సూపర్వైజర్లను కేటాయించడం జరిగిందన్నారు. ఈనెల 8వ తేదీ నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభం చేయడం జరుగుతుందని, ప్రభుత్వం పూర్తిస్థాయిలో 56 ప్రధాన ప్రశ్నలు ఇతర ప్రశ్నలతో కలిపి 75 ప్రశ్నల పుస్తకాన్ని రూపొందించింది అన్నారు. ఈ సర్వే నిర్వహించేందుకు ఎన్యూమరేటర్లుగా మండలంలో కార్యదర్శులు, ఉపాధ్యాయులు, అంగ





గాన్వాడి ఉపాధ్యాయులను నియమించడం జరుగుతుందన్నారు. సర్వేను జాగ్రత్తగా నిర్వహించి ప్రభుత్వ లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ ఎస్ సంపత్ కుమార్, ఎంపీడీవో జి. సురేందర్, ఎంఈఓ జయరాజు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యా యులు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా జరిగిన మెడికల్ క్యాంపు




## ప్రభుత్వ రంగంలో వైద్యం సేవలను పెంచాలి - నున్నా నాగేశ్వరరావు

ఖమ్మంప్రతినిధి ప్రజా జ్యోతి : విద్య, వైద్యం రంగాలను పూర్తిగా ప్రభుత్వ పరం చేయాలని, ప్రధానంగా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా వున్న వైద్యులు, నర్సుల పోస్ట్ లను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో ప్రతి నెలా ఒక ప్రత్యేకమైన హెల్త్ డాక్టర్ తో ఉచితంగా వైద్య సేవలు అందిస్తామని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. శనివారం మంచికంటి భవన్ లో సిపిఎం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ, బోడేపూడి విజ్ఞాన కేంద్రం ( బివికె ) ఆధ్వర్యంలో బిపి, షుగర్ మెడికల్ క్యాంపు విజయవంతం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన నున్నా నాగేశ్వరరావు మెడిసిన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా ఉచితంగా ఖమ్మం జిల్లాలో నడుస్తున్న ఏకైక మెడికల్ క్యాంపు ఇదే అని తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో ప్రతి మనిషి ఆరోగ్యంగా వుండాలంటే పౌష్టికాహారం అవసరం ఉందని, ఆరోగ్యకరమైన జీవితాలను ఇవ్వాలని బాధ్యత ప్రభుత్వానిదే అని



తెలిపారు. క్యాన్సర్, హార్ట్ తదితర రోగాలు ఈమధ్య కాలంలో బాగా పెరిగాయి అని, వీటికి చికిత్స కోసం ప్రయివేటు ఆసుపత్రికి వెళితే ఆస్తులు అమ్ముకునే స్థితికి వచ్చారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలను రక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం న్యూరో ఫిజీషియన్ డాక్టర్ జడల రణధీర్ రోగులను పరీక్షించి రెండు వందల మంది పేషెంట్లకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా కంటి పరిక్షలు, షుగర్, బిపి సేవలను ఉచితంగా నిర్వహించారు. అనంతరం బిపి షుగర్ కు నెలకు సరిపడా మందులు అందించారు. ప్రముఖ డాక్టర్ రాజేష్ చెవి, ముక్కు, గొంతు వైద్య సేవలు అందించారు. ప్రముఖ డాక్టర్ సి.భారవి, డాక్టర్ రావిళ్ళ రంజిత్, డాక్టర్ కొల్లి అనుదీప్ ,డాక్టర్ పి సుబ్బారావు , డాక్టర్ జెట్ల రంగారావు పేషెంట్లను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, బివికె ట్రస్ట్ మేనేజర్ వై.శ్రీనివాసరావు, సిపిఎం పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, ఎమ్ సుబ్బారావు, పి.ఝాన్సీ, అఫ్జల్, వాసిరెడ్డి వీరభద్రం , నర్రా రమేష్, పి వాసు, మల్లికార్జున్ రెడ్డి, గుమ్మడి బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 2025 నాటికి నరేగా క్రింద మంజూరు చేసిన పనులు పూర్తి చేయాలి






**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)**

**పొలం బాటలు క్రింద అవసరమైన రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి**

**నరేగా పనులు, ఇందిరా మహిళా శక్తి, రోడ్డు నిర్మాణ పనులు మొదలగు అంశాల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : మార్చి 2025 నాటికి నరేగా క్రింద మంజూరు చేసిన పనులు పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు.
శనివారం మంత్రి, హైదరాబాద్ లోని సచివాలయం నుంచి నరేగా పనులు, ఇందిరా మహిళా శక్తి, రోడ్డు నిర్మాణ పనులు పై రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా లిమంత్రి మాట్లాడుతూ,గ్రామీణ ఉపాధి హామీ పనుల క్రింద మంజూరైన పనులు గ్రామాలలో త్వరగా పూర్తయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాలలో రోడ్ల నిర్మాణం, ఇంకుడు గుంతల నిర్మాణం, మౌళిక వసతుల కల్పన కోసం మంజూరు చేసిన నిధులను మార్చి, 2025 లోపు ఖర్చు చేయాలని మంత్రి అన్నారు. మహిళలు ఆర్థికంగా స్థిరపడేందుకు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందిస్తూ 17 రకాల వ్యాపార యూనిట్ల ఏర్పాటులో అవసరమైన సహాయ, సహకారాలు అందజేస్తున్నామని తెలిపారు. గ్రామాలలో ప్రతి ఇంటిలో టాయిలెట్ ఉండే విధంగా చూడాలని, నూతనంగా నిర్మాణం అవుతున్న ఇండ్లను గుర్తించి అక్కడ స్వచ్ఛ భారత్ మిషన్ క్రింద టాయిలెట్లు నిర్మించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. గ్రామాలలో అవసరమైన చోట సామూహిక టాయిలెట్ల నిర్మాణం చేపట్టాలని అన్నారు. రాబోయే 4 నెలలో చేపట్టే పనులకు పక్కా ప్రణాళిక తయారు చేయాలని సూచించారు. గ్రామాలలో అవసరమైన చోట చిన్న, చిన్న చెక్ డ్యాం నిర్మించాలని, మనం చేసే పనులు నలుగురికి ఉపయోగపడాలని అన్నారు. ప్రజలను భాగస్వామ్యం చేస్తూ పనులు చేపట్టాలని, గ్రామ సభలను ఏర్పాటు చేసి అభివృద్ధి పనుల ప్రాధాన్యత క్రమంలో నిర్దేశించుకుని చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. గ్రామంలో వ్యవసాయ పొలాలకు అవసరమైన రోడ్డు నిర్మాణ పనులను పొలం బాటలు కార్యక్రమం కింద చేపట్టాలని, అవసరమైన మొక్కలు నర్సరీలో పెంచాలని అన్నారు. ఈ వీడియో సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, అడిషనల్ డిఆర్డీవో శిరీష, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాలుగవ డివిజన్లో సమస్యల పరిష్కారం చేయాలి



మధిర ఆర్ సి ప్రజా జ్యోతి : మధిర మున్సిపాలిటీ నాలుగో డివిజన్ లో నెలకొన్న ముఖ్య సమస్యలను మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ గారికి కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సామినేని రామనాథం వార్డులో నెలకొన్న ముఖ్య సమస్యలను కమిషనర్ కి వివరించడం జరిగినది. నాలుగవ డివిజన్లో పారిశుద్ధ్య పనులు అస్తవ్యస్తముగా ఉన్నవని కాలువలు, డ్రైనేజీలలో పిచ్చి మొక్కలు పెరిగిపోయి నందు వల్ల వాటిని క్లీన్ చేయించమని దానివల్ల దోమలకాటుకి గురిపడి డెంగ్యూ, మలేరియా లాంటి విష జ్వరాల బారిన పడకుండా దోమల మందు పిచికారి చేయించమని, ఇల్లిందలపాడులో డ్రైనేజీల వెంట పిచ్చి చెట్లు పెరగడం వల్ల చీకటిలో పాములు తిరుగుతున్నందువల్ల వెలగని వీధిలైట్లు వేయించమని, ముత్యాలమ్మ గుడి వద్ద ఎస్సీ కాలనీలో నీటి సమస్య ఉన్నందువల్ల పాడైపోయిన చేతి బోర్లు వెంటనే రిపేరు చేయించవలసినదిగా కమిషనర్ ని సమస్యల గురించి కోరటం జరిగినది. పైన తెలిపిన సమస్యలకు మున్సిపల్ కమిషనర్ స్పందించి వెంటనే పరిష్కారం మార్గము చూస్తానని హామీ ఇవ్వడం జరిగినది . ఈ కార్యక్రమంలో ఇల్లిందలపాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు బోడెపూడి గోపీనాథ్, కోట డేవిడ్, కంభంపాటి మురళి, భీమనపల్లి సాంబశివరావు, తాళ్లూరి రాధా కుమార్ పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ**

**ప్రాథమిక టీచర్లను ఎన్యుమరేటర్ లుగా నియామకం**

**నవంబర్ 5 నాటికి హౌస్ లిస్టింగ్ ప్రక్రియ పూర్తి చేయాలి**

**ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలి**

**ఇంటింటి సర్వే సన్నద్ధతపై, ధాన్యం, పత్తి కొనుగోళ్లపై వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన అదనపు కలెక్టర్**



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : ఖమ్మం జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాలోని తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, ఎం.ఈ.ఓ లు, సంబంధిత అధికారులతో వీడియో సమావేశం ద్వారా ఇంటింటి సర్వే సన్నద్ధత పై, ధాన్యం, పత్తి కొనుగోళ్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు ప్రాథమిక పాఠశాల టీచర్లను ఎన్యుమరేటర్ లుగా వినియోగించాలని, ప్రాథమిక పాఠశాలలు ఉదయం ఒక పూట మాత్రమే పని చేయాలని, మధ్యాహ్నం నుంచి టీచర్లు ఎన్యుమరేషన్ లో పాల్గొనేలా చూడాలని అన్నారు. సెలవు రోజుల్లో పూర్తి స్థాయిలో ఎన్యుమరేషన్ జరిగేలా ఉండాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లను మండలాల వారీగా 10 శాతం రిజర్వ్ తో సహా వెంటనే నియమించి, వారికి శిక్షణ అందజేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రతి సూపర్ వైజర్ పరిధిలో ఒక రిజర్వ్ బృందం ఉండాలని అన్నారు. ప్రతి ఎన్యుమరేటర్ తన పరిధిలో 150 ఇండ్లు ఎక్కడ ఉన్నాయో చూసి, ఇంటి పైన స్టిక్కర్ అతికించాలని, హౌస్ లిస్టింగ్ ప్రక్రియతో స్టిక్కరింగ్ కూడా జరగాలని అదనపు కలెక్టర్ సూచించారు. నవంబర్ 5 నాటికి హౌస్ లిస్టింగ్ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. నవంబర్ 6, 7 తేదీలలో రెండవ దఫా ఎన్యుమరేటర్ లకు, డేటా ఎంట్రీ బృందాలకు శిక్షణ నిర్వహించాలని అన్నారు. ఒక సూపర్ వైజర్ పరిధిలో కనీసం 3గురు డేటా ఎంట్రీ ఆపరేటర్ లు నియమించాలని , అవసరమైన పక్షంలో స్థానికంగా ఉన్నవారిని ఎంపిక చేసుకోవాలని ఆదనపు కలెక్టర్ అన్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న సరిహద్దు మండలాల పరిధిలో చెక్ పోస్టుల వద్ద అధికారులకు డ్యూటీలు కేటాయించాలని అన్నారు. జిల్లాలో 5 మండలాల పరిధిలో ఉన్న 9 పత్తి కొనుగోలు కేంద్రాలను సంబంధిత తహసిల్దార్ లు సందర్శించి రిపోర్ట్ అందించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు జిల్లా వ్యాప్తంగా పూర్తి స్థాయిలో ఓపెన్ చేయాలని అన్నారు. కోనుగోలు కేంద్రాలలో అవసరమైన పరికరాలు ఉండేలా జిల్లా మార్కెటింగ్ అధికారితో సమన్వయం చేసుకోవాలని సూచించారు. గన్ని సంచుల లభ్యత పరిశీలించి అవసరమైన గన్ని సంచులు ఆర్డర్ పెట్టాలని అన్నారు. ధాన్యం కొనుగోలు, ఎన్యుమరేషన్ లో ప్రజలకు ఏదైనా ఇబ్బందులు ఉంటే 1077 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, దీనిపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో సమావేశంలో ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, సిపిఓ ఏ. శ్రీనివాస్, డి.ఈ.ఓ. సోమశేఖర శర్మ, డి.ఆర్.ఓ. రాజేశ్వరి, ఆర్డీఓ లు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, నియోజకవర్గ ఇన్చార్జి అధికారులు, మునిసిపల్ కమిషనర్ లు, ఎంపీఓలు, ఎం.ఎస్.ఓ. లు, సంబంధిత శాఖల అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, తదితరులు పాల్గొన్నారు.

# గోపాలమిత్ర ఉచిత పశు వైద్య శిబిరం విజయవంతం





కల్లూరు నవంబర్ 02(ప్రజా జ్యోతి): మండలంలోని ఎర్రబోయినపల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ మరియు పశుగణాభివృద్ధి సంస్థ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని మండల పశువైద్యాధికారి డా.మమత ప్రారంభించారు.ఈ శిబిరంలో 32 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్స చేయడం జరిగింది.అలాగే 26 దూడలకు నట్టల నివారణ మందు త్రాగించినట్లు డా.మమత తెలిపారు.ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ కె మమత రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ లింగ నిర్ధారణ వీర్య నాలళికలు( ఆడ దూడలు పుట్టుక) అందుబాటులో ఉన్నట్లు తెలియచేస్తూ రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ లింగ నిర్ధారణ వీర్యనాలళికలతో 90% చూడు నిలుస్తాయని ఈ లింగ నిర్ధారణ వీర్య నాలళికల ధర 675 రూ.ఉండగా దానికి ప్రభుత్వ నుండి 425 రూపాయలు సబ్సిడీ ఉంటుందని,రైతు వాటా కింద 250 రూపాయలు చెల్లించాలని తెలిపారు.ఆడ దూడలు పుట్టే వీర్య నాలికలు మీకు సమీప పశు వైద్యశాలలో కానీ మీ గ్రామంలో ఉన్న గోపాలమిత్రుల వద్ద గాని అందుబాటులో ఉంటాయని తెలుపుతూ ఆడ దూడలు పుట్టే మేలైన వీర్య నాలికలను వినియోగించుకోవాలని రైతులకు సూచించారు.ఇప్పటి వరకు లింగ నిర్ధారణ వీర్య నాలికలతో కల్లూరు మండలంలో 15 ఆడ దూడలు పుట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలోని వి ఎల్ వో శ్రీనివాసరావు,గోపాలమిత్ర సూపర్వైజర్ టి వెంకటేశ్వర్లు,ఎన్ కోటేశ్వరరావు,కే అప్పారావు,కృష్ణ ప్రసాద్ శివకృష్ణ,రమేషు,విజయ్ భాస్కర్ మరియు రైతులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో.. రైతులకు పొలంబాట




కల్లూరు నవంబర్ 02(ప్రజా జ్యోతి): విద్యుత్ శాఖ వారి ఆదేశానుసారం కల్లూరు మండలం లోని పుల్లయ్య బంజర తూర్పు లోకారం మరియు పడమర లోకారం గ్రామాలలోని వ్యవసాయ వినియోగ దారులతో పొలంబాట కార్యక్రమము నిర్వహించటం జరిగినది.ఈ కార్యక్రమములో భాగంగా వ్యవసాయ వినియోగదారులకు వ్యవసాయ మోటర్లకు కెపాసిటర్ల వినియోగం వలన కలుగు ప్రయోజనములపై అవగాహన కల్పించటం జరిగినది.విద్యుత్ ప్రమాదాలపై వారికి అవగాహన కల్పించి వారి వ్యవసాయ మోటర్లు విద్యుత్ సరఫరాలో ఏవైన లోపాలు తలెత్తినట్లయితే స్వంతగా చేసుకోకుండా విద్యుత్ సిబ్బంది ద్వారా మాత్రమే సరిచేయించుకోవలసిందిగా అవగాహన కల్పించటం జరిగింది. ఈ కార్యక్రమంలో కల్లూరు విద్యుత్ శాఖ సహాయ ఇంజనీర్ మరియు సిబ్బంది పాల్గొనటం జరిగింది.

# నవంబర్ 8 నుండి రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు.

### ఆశ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు.



సత్తుపల్లి నవంబర్2 ప్రజా జ్యోతి. : ఆశ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను ఈనెల 8 నుంచి రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ నిర్వహిస్తామని సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పోస్టర్ ను ఆవిష్కరించారు. టోర్నమెంట్ పోటీలు గెలుపొందిన మొదటి బహుమతి 50 వేలు,2వ బహుమతి 30వేలు గా ప్రకటించారు. వీటికి రిజిస్ట్రేషన్ ఈ నెల 6 వరకు చేపించుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 9866947172,76808 38169 సంప్రదించాలన్నా. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనందబాబు,చల్లగుండ్ల నరసింహారావు,గాదె చెన్నారావు,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,మానుకోట ప్రసాద్,మట్టా చెన్నారావు, గ్రాండ్ మౌలాలి,రఫీ,యునిస్ రాకేష్ తదితరులున్నారు.

# నాలుగవ డివిజన్లో సమస్యల పరిష్కారం చేయాలి



మధిర ప్రజా జ్యోతి : మధిర మున్సిపాలిటీ నాలుగో డివిజన్ లో నెల కొన్న ముఖ్య సమ స్యలను మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ గారికి కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సామినేని రామనాథం వార్డులో నెలకొన్న ముఖ్య సమస్యలను కమిషనర్ కి వివరించడం జరిగినది. నాలుగవ డివిజన్లో పారిశుద్ధ్య పనులు అస్తవ్యస్తముగా ఉన్నవని కాలువలు, డ్రైనేజీలలో పిచ్చి మొక్కలు పెరిగిపోయి నందు వల్ల వాటిని క్లీన్ చేయించమని దానివల్ల దోమలకాటుకి గురిపడి డెంగ్యూ, మలేరియా లాంటి విష జ్వరాల బారిన పడకుండా దోమల మందు పిచికారి చేయించమని, ఇల్లిందలపాడులో డ్రైనేజీల వెంట పిచ్చి చెట్లు పెరగడం వల్ల చీకటిలో పాములు తిరుగుతున్నందువల్ల వెలగని వీధిలైట్లు వేయించమని, ముత్యాలమ్మ గుడి వద్ద ఎస్సీ కాలనీలో నీటి సమస్య ఉన్నందువల్ల పాడైపోయిన చేతి బోర్లు వెంటనే రిపేరు చేయించవలసినదిగా కమిషనర్ ని సమస్యల గురించి కోరటం జరిగినది.పైన తెలిపిన సమస్యలకు మున్సిపల్ కమిషనర్ స్పందించి వెంటనే పరిష్కారం మార్గము చూస్తానని హామీ ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో ఇల్లిందలపాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు బోడెపూడి గోపీనాథ్, కోట డేవిడ్, కంభంపాటి మురళి, భీమనపల్లి సాంబశివరావు, తాళ్లూరి రాధా కుమార్ పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి యోగ పోటీలకు బాలికల పాఠశాల విద్యార్థులు.



సత్తుపల్లి నవంబర్2 ప్రజా జ్యోతి .: ఇటీవల తనికెళ్ళ గ్రామంలో జరిగిన యోగ టీం సెలక్షన్ లో అండర్-17 మరియు అండర్-14 బాలికల విభాగంలో,ఖమ్మం జిల్లా యోగా టీమ్ కొరకు సెలెక్షన్స్ జరిగాయి. ఈ సెలెక్షన్స్ లో సత్తుపల్లి బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు మంచి ప్రతిభను చూపి ఏకంగా ఏడుగురు సెలెక్ట్ అయ్యారు.అండర్ -14 విభాగం లో ముస్కాన్ 6th క్లాస్, . ఆశాబీ 6th క్లాస్, .కావ్య 7th క్లాస్, . వర్షిత 8th క్లాస్. అండర్ -17 విభాగం లో . శ్రీవల్లి 9th, నాగశ్రీ 9th మరియు గ్. క్రాంతి 8th వీరు యోగాసనాలలో అత్యంత ప్రతిభను కనబరచి ఏకంగా ఒకే పాఠశాల నుండి ఏడుగురు ఖమ్మం జిల్లా టీమ్ లో సెలెక్ట్ అయ్యారు. వీరు ఈ నెల 5 వ తేదిన వరంగల్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు.రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనే క్రీడాకారులను వీరికి శిక్షణ ఇచ్చిన PD చీకటి శ్రీదేవిని, పాఠశాలప్రధానోపాధ్యాయుడు నీరుడు నాగేశ్వర రావు మరియు పాఠశాల స్టాఫ్ అందరూ అభినందించారు.

# వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మాలోత్ రాందాస్ నాయక్.





కారేపల్లి, నవంబర్ 2, ప్రజా జ్యోతి: : వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రామదాసు నాయక్ కుటుంబ సమేతంగా శనివారం ఆంధ్రప్రదేశ్ లోని ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం డివిజన్ లోగల ద్వారకా తిరుమల నందు వెంచేసి ఉన్న వెంకటేశ్వర స్వామి వారిని, మద్ది వీరాంజనేయ స్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ద్వారకాతిరుమల వెంకటేశ్వర స్వామి దేవస్థానం అర్చకులు, ఆలయ కమిటీ వారు ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు ఘన స్వాగతం పలికి ఆలయ విశిష్టత గురించి వివరించి సత్కరించినారు, వేద పండితుల ఆశీర్వచన, మండపం నందు ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు వైరా నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో, అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని, తెలంగాణ రాష్ట్రం దేశానికి మోడల్ గా అభివృద్ధి చెందాలని కోరుకున్నారని పేర్కొన్నారు.

## మెస్ చార్జీల పెంపుపై హర్షం.



కారేపల్లి,నవంబరు 02,ప్రజా జ్యోతి: గురుకుల హాస్టల్ ల మెస్ చార్జీల పెంపు పట్ల సింగరేణి మండల పరిధిలోని గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపల్ జి.హరికృష్ణ, అధ్యాపక బృందం,విద్యార్థులు శనివారం హర్షం వ్యక్తం చేశారు. మిస్ చార్జీల పెంపు కోసం గత ఏడు సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నాము. గురుకుల హాస్టల్లో దాదాపు 40 శాతం మెస్ చార్జీల పెంపును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావులకి శనివారం సింగరేణి గురుకుల పాఠశాల యాజమాన్యం,విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ..ఈ మేస్ చార్జీల పెంపుతో మూడవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు నెలకి 1330 రూపాయలు,8 తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు 1540 రూపా యలు,ఇంటర్ విద్యార్థులకు 2100 రూపాయలు పెంచడం ద్వారా విద్యార్థులకు సరైన పౌష్టికాహారాన్ని అందించగలుగుతామని అన్నారు.

## నిబద్ధత... నిజాయితీ కలిగిన కార్యకర్తను కోల్పోయాం



### సుజాత మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

### తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి పొంగులేటి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : నిబద్ధత,నిజాయితీ కలిగిన చురుకైన కార్యకర్తను కాంగ్రెస్ పార్టీ కోల్పోయిందని సుజాత మృతి తమ పార్టీకి తీరని లోటని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని వైయస్సార్ నగర్ కాలనీకి చెందిన చింతల సుజాత శనివారం ఉదయం అదే ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందింది. మృతి విషయం తెలుసుకున్న మంత్రి పొంగులేటి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ప్రకటన విడుదల చేశారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో చురుగ్గా పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయంలో కీలకపాత్ర పోషించిందని గుర్తు చేశారు. ఆమె మృతి తనను కలచి వేసిందని పేర్కొన్నారు. సుజాత ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నట్లు పేర్కొన్నారు.మృతదేహాన్ని నివాళులు అర్పించిన దయాకర్ రెడ్డి.సుజాత మృతి విషయం తెలుసుకున్న మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆమె అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం








### ముఖ్య అతిథులు: సినీ హీరో సుమన్ ఎమ్మెల్యే మట్టరాగమయి

పెనుబల్లి, నవంబర్02, (ప్రజాజ్యోతి): ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం కేంద్రంలో గౌడ సేన ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన బహుజన చక్రవర్తి గోల్కొండ కోటను ఏలిన తొలి బహుజన వీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ విగ్రహాన్ని స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానందుతో కలిసి సినీ హీరో సుమన్ తల్వార్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సినీ హీరో సుమన్ మాట్లాడుతూ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించడం ఆనందంగా ఉంది అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో అనేక విగ్రహాలను ఆవిష్కరించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని కల్లుగీత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. 40 సంవత్సరాల తన సినీ పరిశ్రమలో తనను ఎంతగానో ఆదరించిన అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో మహిళలు హాజరవ్వటం పట్ల హర్షం వ్యక్తం తెలియజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన సుమన్ గౌడ్ కు భారీ ర్యాలీ నిర్వహించి ప్రత్యేక స్వాగతాన్ని పలికారు. ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గారి పోరాట ఘన చరిత్ర గురించి ప్రజలకు వివరించారు. అనంతరం సినీ హీరో సుమన్ సేవా కార్యక్రమాలు, వారి నటన గొప్పతనం గురించి తెలియజేశారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని గౌడ సోదర కుటుంబాలకు నిత్యం అందుబాటులో ఉంటామని, వారి సమస్యల పరిష్కారం కోసం అన్ని విధాల సహకరిస్తామని, త్వరలో మరికొన్ని కాటమయ్య రక్షణ కిట్లు గౌడ సోదరులకు అందిస్తామని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తోడు కుటుంబాలకు అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర, ఖమ్మం జిల్లా, పెనుబల్లి గౌడ సంఘం అధ్యక్షులు, గౌడ సం ఘం కమిటీ సభ్యులు, విగ్రహ కమిటీ సభ్యులు, విగ్రహ దాతలు, గౌడ కుటుంబ సోదరులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాలకు హాజరైన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్





రఘునాథపాలెం ప్రజా జ్యోతి : మండలం పరిధిలోని గ్రామాల్లో కార్యక్రమంలో పాల్గొన్న మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శనివారంచిమ్మపూడి గ్రామం నందు లింగంపల్లి వెంకన్న మనవడి అన్నప్రాసన కార్యక్రమానికి హాజరయ్యారు.ఇటీవల మరణించిన కాంపాటి రాములు దశదిన కర్మకు హాజరయ్యారు.జీకే బంజర గ్రామం నందు భూక్యా లక్ష్మణ్ భార్య మంగ ఇటీవల మరణించగా దశదిన కర్మకు హాజరయ్యారు.పువ్వాడ ఉదయ్ నగర్ గ్రామం నందు బత్తుల వెంకటేశ్వర్లు భార్య సావిత్రి మరణించగా పార్ధివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.శివాయిగూడెం గ్రామం నందు ఇటీవల మరణించిన గార్లపాటి కళ్యాణ్,గార్లపాటి విజయ్ కుమార్ కుటుంబాలను పరామర్శించి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు.మాజీ ఎంపిపి గుత్తా రవి,ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,దొంతు సత్యనారాయణ,పిన్ని కోటేశ్వరరావు ,మెంటం రామారావు,కొంటెముక్కల వెంకటేశ్వర్లు,తాత వెంకటేశ్వర్లు, ముత్తయ్య, సైదులు,భద్రయ్య, శ్రీను,విజయ్,రవి,రాములు,నంద,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


# సారూ......తీగలాగండి డొంక కదులుతుంది

-మొదటిపేజీ తరువాయి

అధికారుల నిబంధనలు ఇక్కడ మచ్చుకైనా కూడా పనిచేయడం లేదని తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.ఎవరైనా ప్రశ్నిస్తే నోట్ల కట్టలు ఎరవేసి కట్టడి చేయడంలో దిట్టా అవినీతికి అక్రమాలకు నిలయముగా సహకార సంఘాలు అడ్డాగా మారాయని ఎవరి చేతివాటం వారు చూపుతూ అందిన కాడికి దండుకొనే ప్రయత్నాలు కొనసాగాయని మండలంలో సొసైటీ డైరెక్టర్లే బహిరంగ ఆరోపణలు గుప్పిస్తున్నారు.మండలంలో కల్లూరు సొసైటీ ఇటువంటి ఆరోపణలు ప్రస్తుతం ఎదుర్కొంటున్నట్లు తెలుస్తుంది.గత ప్రభుత్వంలో రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేసి జరిగిన వ్యాపారం ద్వారా సహకార సంఘానికి కమిషన్ ఇవ్వడం జరుగుతుంది.అందులో సొసైటీ సిబ్బందికి 10 శాతం కమిషన్ పంచడం జరుగుతుంది.కానీ సొసైటీ చైర్మన్,సీఈఓ చేతివాటం ప్రదర్శించి సిబ్బందికి డబ్బులు ఇవ్వలేదని ఆరోపణలు వచ్చాయి.సొసైటీ ఎన్నికల్లో ఐదవ వార్డు బిసి రిజర్వేషన్ ఉండగ ఉద్దేశపూర్వకంగానే బీసీ కులస్తులను ఓసీ కులస్తులుగా చిత్రీకరించి ఎన్నికలు నిర్వహించారని వాదన ఉంది. సొసైటీ ఎన్నికలకు సహకరించిన సొసైటీ సిబ్బంది ఒకరు ఎటువంటి అర్హతలు లేకపోయినా సీఈఓ గా ఎన్నుకొని హడావుడిగా పదోన్నతి కల్పించారని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తుంది.అదే సొసైటీలో అన్ని అర్హతలు ఉండి గత ఆరేడు సంవత్సరాలుగా పనిచేస్తున్న సొసైటీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించేందుకు 2019 ఫిబ్రవరి లోపు సొసైటీలో కొనసాగిన సిబ్బందిని రెగ్యులర్ చేసేందుకు తీర్మానాలు పంపించమని సహకార సంఘాలకు జీవో 44 జారీ చేయగా సొసైటీ చైర్మన్ సీఈఓ నిర్లక్ష్యం వలన ఉద్యోగాలు కోల్పోయామని సొసైటీ సిబ్బంది ఆవేదన వ్యక్తంచేశారు.సొసైటీలో సర్వీస్ రికార్డులను హడావుడిగా ఏడు సంవత్సరాల రికార్డును ఒకేరోజు ఒకే వ్యక్తితో రాయించారని రికార్డు పరమైన ఆధారాలున్నాయని తెలియజేశారు.సొసైటీలో అవినీతి అక్రమాలపై సొసైటీ డైరెక్టర్ కృష్ణ%శీ%శెట్టి నరసింహారావు తెలంగాణ రాష్ట్ర రిజిస్టర్ ఆఫ్ కోపరేటివ్ సొసైటీ హైదరాబాద్ వారికి ఫిర్యాదు



చేశారు . ఉన్నతాధికారి ఆదేశాలతో హడావుడిగా గుట్టు సప్పుడు కాకుండా అధికార యంత్రాంగం కాసులకు కక్కుర్తిపడి విచారణకు వచ్చిన అధికారులు తూతు మంత్రంగా నిర్వహించారని ఆరోపణ చేశారు.పలు అవినీతి ఆరోపణపై సాక్షాధారాలతో నిరూపించిన అధికార యంత్రాంగం ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని ఇంతకంటే దౌర్భాగ్యం పరిస్థితి ఉండదని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు.తీగ లాగితే డొంక కదులుతుందని సామెతగా మరెన్నో ఆశ్చర్యకరమైన అవినీతి అక్రమాలు వెలుగు చూశాయని, సమాచారం ఉన్న అధికారులు నిమ్మకి నీరెత్తనట్లు వ్యవహరించటం ఇంటి దొంగలను కాపాడే ప్రయత్నం జరిగిందని బహిరంగ ఆరోపణలు గుప్పించారు.సర్వీస్ రికార్డు విషయంలో గతంలో పనిచేసిన చైర్మన్,సీఈఓ ల ద్వారా సర్వీస్ రికార్డ్ తయారు చేయబడిన వాటిని లేకుండా చేసి తన సొంతగా ఏడు సంవత్సరాల రికార్డును ఒకే వ్యక్తితో ఒకే సిరాతో ఒకేరోజు రాసినట్లు పలు ఆరోపణలు చేసిన అధికారులు ఎటువంటి అవినీతి తెల్సుకోకుండా దాచి పెట్టడం ఎంతవరకు సమంజసం అని ఆయన అధికార యంత్రాంగం ను ప్రశ్నించారు.ధాన్యం కమిషన్లో వచ్చిన సుమారు 12 లక్షల రూపాయలు సిబ్బందికి ఇవ్వకుండా చేతివాటం ప్రదర్శించారని పలు అవినీతి అక్రమాలపై



To,
The Registrar of Co-operative Societies,
3rd Floor, Gruhakapla Building
M.J. Road, Nampally
Hyderabad

Sub : LSCS - Kalluru నందు జరిగిన మరియు జరుగుచున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకొనుట గురించి

Ref 1 : LSCS - Kalluru నందు జరిగిన మరియు జరుగుచున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకొనవలెనని, ఇచ్చిన నా యొక్క లేఖ తేదీ 28.10.2023.

Ref 2 : PIO/APIO-District Co-operative Office గారికి సమాచారం ఇవ్వగలరని కోరిన నా యొక్క లేఖ.

Ref 3 : PIO/APIO- District Co-operative Office యొక్క లేఖ Rc.No.105/2022-A1,తేది.06.09.2023

Ref 4 : PIO/APIO- District Co-operative Office యొక్క లేఖ Rc.No.105/2022-A1,తేది.06.09.2023

Ref 5 : Appellate Authority, LSCS-Kalluru గారికి ఇచ్చిన నా యొక్క లేఖ తేది.22.09.2023.

Respected Sir/Madam,

ఖమ్మం జిల్లా, కల్లూరు మండలం నందుగల LSCS - కల్లూరుకు, సహకార ఎన్నికల్లో భాగంగా ఫిబ్రవరి-2020 నందు ఎన్నికలు జరిగినవి. అట్టి ఎన్నికల్లో ఎన్నికైన ప్రస్తుత చైర్మన్ గా ఉన్న టోటోలు లక్ష్మణరావు అక్రమ మార్గంలో, అన్యాయంగా గెలిచినట్లు మాకు కొద్దిపాటి సమాచారం కలదు. ఆయన గెలిచిన 5 వార్డు నందలి తుది ఓటరు జాబితాలో రాజకీయ పలుకుబడితో అట్టి Ward, Reservation ప్రకారం Open Category గా వచ్చేలాగా చేసినారని తెలిసినది. ఇట్టి విషయం గురించి తెలుసుకుంటుకై PIO/APIO-District Co-operative Office గారికి RTI Act-2005 ద్వారా సమాచారం కొరకు దరఖాస్తు చేసుకొనగా , ఎన్నికల రికార్డులు ఆరు

Page | 1

ఆరోపణ చేశారు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి సమగ్ర విచారణ 51 ఎంక్వయిరీ వేసి నిజా నిజాలు రాబట్టి అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకొని సొసైటీలను కాపాడాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

# జమ్మికుంటలో ఘనంగా బల్మూరు వెంకట్ జన్మదిన వేడుకలు...

ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం

నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు..

**జమ్మికుంట :** జమ్మికుంట పట్టణ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న అధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమం, ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి ఇమ్రాన్, అధ్వర్యంలో జమ్మికుంట గాంధీ చౌరస్తాలో కేక్ కట్ చేసి బాణాసంచా పెద్ద ఎత్తున పేల్చి సంబరాలు జరుపుకోవడం జరిగింది. నాయకులు కసుబోజుల వెంకన్న మాట్లాడుతు డైనామిక్ యంగ్ లీడర్ బల్మూర్ వెంకట్ గత పది సంవత్సరాలుగా విద్యార్థి నాయకుడుగా ఎన్నో ఉద్యమాలు విద్యార్థుల సమస్యలను పరిష్కరించారని నిరుద్యోగుల తరుపున పోరాటాలు చేసినారని,గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేసిన నాయకుడని గత బిఆర్ఎస్ ప్రభుత్వం బల్మూర్ వెంకట్ పై సుమారు ఎనభై కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టినా అదరక బెదరక టిఆర్ఎస్ ప్రభుత్వాన్నీ నిలదీశాడని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత బల్మూర్ వెంకట్, చేసిన సేవలను అదిష్టానం గుర్తించి అతనికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చారని కాంగ్రెస్ పార్టీ లో కష్ట పడ్డవారికి పదవులు వస్తాయి అనటానికి బల్మూర్ వెంకటే నిదర్శనం అని అతనికి బాధ్యతలు పెరిగాయని హుజూరాబాద్ నియోజకవర్గంలోని ప్రజలకు ,అన్నీ వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటున్నాడని బల్మూర్




వెంకట్, ఇంకా ఉన్నత పదవులు చెపట్టాలని కోరుకుంటూ ఆయురారోగ్యాలతో ఉండాలని, ఇలాంటి జన్మదిన కార్యక్రమాలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో సినియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి సలీం, చిన్నింటి నాగేంద్ర, ఎగ్గని శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాస్, పోతుల శ్రీనివాస్, చిలివేరి రాజమౌళి, ఉప్పుల సాంబశివరెడ్డి ,చంచెల శ్రీనివాస్, గొట్టె ప్రభుదాస్, గుర్రపు ప్రవీణ్, కుతాడి రాజయ్య, గుల్లి మొగిలి, గడ్డం రమేష్, పనికెల శ్రీకాంత్, జియాఉల్ అలి, అకినపెల్లి మహేందర్, తదితరులు పెద్ద ఎత్తున యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తలు పాల్గొన్నారు..